నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 7 నవంబర్ 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12
TUESDAY, NOVEMBER 7, 2023 | | PAGES




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, చిత్రంలో ఎంపీ నామా, మేయర్ నీరజ, ఏఎంసీ చైర్మన్ శ్వేత

## సామాన్యుల చెంతకు..

# సర్కారు వైద్యం



- కార్పొరేట్ స్థాయిని మించి వైద్య సేవలు
- మన్యానికి వరంగా మెడికల్, నర్సింగ్ కాలేజీలు
- తల్లీబిడ్డల కోసం వంద బెడ్లతో పెద్దాసుపత్రి
- తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు
- పలు ఆసుపత్రులు అప్‌గ్రేడ్.. బెడ్ల సంఖ్య పెంపు..
- వాటిల్లోనూ ఆపరేషన్లు..
  నూతన వైద్యుల నియామకం



ఏజెన్సీ ప్రాంతంలో సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆస్పత్రులు.. శిథిలావస్థకు చేరిన భవనాలు.. ఆపరేషన్ థియేటర్లు.. వైద్యుల నియామకాలు లేక.. మందులు రాక.. ఆస్పత్రికి వెళ్లిన రోగులకు వైద్యం అందక సతమతమయ్యేవారు. 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన'కు అనే పరిస్థితి ఉమ్మడి పాలనలో నిత్యకృత్యం. కానీ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేశారు. 'నేను పోతా సర్కారు దవాఖాన'కు అనేలా తీరొక్క సౌకర్యాలతో తీర్చిదిద్దారు. పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం చేపట్టడంతోపాటు అన్ని జబ్బులకు పరీక్షలు, వాటికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నారు. గడిచిన పదేళ్లలో భద్రాద్రి జిల్లాలో వైద్య రంగం ఎంతో ప్రగతి సాధించింది. దీంతో పేద ప్రజలు, గిరిజన, ఆదివాసీ బిడ్డల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ)

4వ పేజీలో

## పొంగులేటి, తుమ్మల జిత్తులమారి నక్కలు

చిన్నయసూరి కథలో కరటక దమనకులు అనే నక్కలు వాళ్లే..
వారి నటనకు ఆస్కార్ అవార్డులు దక్కినా తక్కువే..
ఖమ్మం సభలో సీఎం కేసీఆర్ వాళ్లని పోల్చిన విధానం అక్షర సత్యం
విలేకర్ల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8వ పేజీలో

## బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- కేసీఆర్ మళ్లీ గెలిస్తేనే ప్రతి కుటుంబానికీ బీమా అందుతుంది
- కూరగాయల వ్యాపారుల సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా
- రేగా సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి వంద కుటుంబాలు

8వ పేజీలో



కూరగాయలు, పండ్ల వ్యాపారులతో ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్‌ఎస్ నాయకులు

## జగన్నాథపురానికి సెంట్రల్ లైటింగ్ తెస్తా

- మళ్లీ గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా
- గ్రామంలో అడుగడుగునా ప్రజల నీరాజనం

8వ పేజీలో



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

- పోడుపై హక్కులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి బానోత్ హరిప్రియ

IV లో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ



నామినేషన్ వేసి బయటకు వస్తున్న తెల్లం వెంకట్రావు

## ఉమ్మడి జిల్లాలో.. మూడోరోజు 24 నామినేషన్లు

4